క్లుప్తంగా

వైభవంగా పోచమ్మ బోనాలు



బోనం ఎత్తుకున్న నల్ల మనోహర్‌రెడ్డి

ఎలిగేడు: మండలంలోని ధూళికట్ట గ్రామంలో పంబాల కులస్తుల ఆధ్వర్యంలో ఆదివారం వైభవంగా పోచమ్మ బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో ఆలయానికి తరలివెళ్లి నైవేద్యం సమర్పించారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నల్ల మనోహర్‌రెడ్డి హాజరై బోనం ఎత్తుకున్నారు. మాజీ సర్పంచ్ దేవ శ్రీనివాస్, దేవ లింగయ్య, దేవ రాజు, దేవ రమేశ్, దేవ రామకృష్ణ, లాలయ్య, సత్తయ్య, దేవ శ్రీనివాస్, శ్రీధర్, సత్యం, అజయ్, అనిల్, మొగిలి, ప్రభాకర్, శ్రీఖర్ పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం



పోటీలను ప్రారంభిస్తున్న ఎస్సై రవిప్రసాద్

కమాన్‌పూర్: రామగిరి మండలం మంథని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహించిన అండర్–14 క్రికెట్ పోటీలను రామగిరి ఎస్సై కటికె రవిప్రసాద్ ఆదివారం ప్రారంభించారు. పోటీల్లో సెంటినరీకాలనీ అండర్–14, మంచిర్యాల గురుష్ క్రికెట్ అకాడమీ టీమ్‌లు పాల్గొన్నాయి. పీవీ.రావు, పింగిళి కృష్ణారెడ్డి, దుర్గాప్రసాద్, ఉప్పుల అనిల్, ప్రదీప్, రవి, రమేశ్ పాల్గొన్నారు.

సుల్తానాబాద్ వాసికి డాక్టరేట్



డాక్టరేట్ అందుకుంటున్న జోగేందర్

సుల్తానాబాద్: జేఎస్ ఫౌండేషన్ సేవలను గుర్తించి నేషనల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ డాక్టరేట్‌ను పట్టణంలోని పూసాలకు చెందిన కనుకుంట్ల జోగేందర్‌కు సంస్థ చైర్మన్ డాక్టర్ మనూల్ ప్రదానం చేశారు. న్యూఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్‌లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆడిటోరియంలో శనివారం రాత్రి జరిగిన కార్యక్రమంలో డాక్టర్ హాకిమ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

జూలపల్లి: మండలంలోని అబ్బాపూర్ గ్రామానికి చెందిన బొడిగె మల్లేశం కుమారుడు శివమనోహర్ అనారోగ్యానికి గురి కాగా చికిత్స నిమిత్తం ఇదే గ్రామానికి చెందిన కచ్చు కొమురయ్య సహకారంతో తెలంగాణ బీజేపీ ఎన్నారై సెల్ గల్ఫ్ మిడిలిస్ట్ కన్వీనర్ జగిత్యాలకు చెందిన పన్నీరు నరేంద్ర బాధితుడికి రూ.5వేలు అందజేశారు. అలాగే దుబాయి ఎల్లాల శీనన్న సేవా సమితి ఉపాధ్యక్షుడు ఇందల్వాయికి చెందిన బాలు బొమ్మడి రూ.5వేలు అందజేశారు.

ట్రాక్టర్ అసోసియేషన్ కార్యవర్గం



ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని ఎల్లంపల్లి, ముర్మూర్ గ్రామాలకు చెందిన ట్రాక్టర్ అసోసియేషన్ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ట్రాక్టర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. అధ్యక్షుడు నక్క శంకర్, ఉపాధ్యక్షుడు పిల్లి హరీశ్, ప్రధాన కార్యదర్శి మగ్గిడి సాగర్, కోశాధికారి గోలివాడ శ్రీనివాస్, కార్యదర్శులు గాండ్ల రమేశ్, ఊటూరి నరేశ్, సలహాదారులు గుమ్ముల లక్ష్మణ్, గోనె తిరుపతి, సంకటి సుధాకర్, రాజయ్య, పెసరి శంకర్, కొదురుపాక పవన్, నువ్వుల సంతోష్, ఎలుక కొమురయ్య, ఆరుముళ్ల మల్లేశ్, గుమ్ముల శ్రీనివాస్, మొగిలి, రాకేశ్, సతీశ్, జూల రాజు, దేవేందర్ పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని తొగర్రాయి గ్రామంలో రేణుక ఎల్లమ్మ ఆలయానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిలుక సతీశ్ ఆదివారం రూ.5016 గౌడ సంఘం నాయకులకు అందించారు. గౌడ సంఘం నాయకులు శ్రీనివాస్‌గౌడ్, అనిల్‌గౌడ్, విజయ్‌గౌడ్ ఉన్నారు.

కొనసాగుతున్న బీరన్న ఉత్సవాలు

ఎలిగేడు: మండలంలోని ధూళికట్ట గ్రామంలో కుర్మ, యాదవ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న బీరన్న పట్నాల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం బీర్ల పూజారులతో సుంకు కార్యక్రమం, సరుగు వేయడం వంటి కార్యక్రమాలను నిర్వహించారు.

ఆ ఊళ్లో ఇంటికో హమాలీ

- గతంలో రోజుకు రూ.వెయ్యి సంపాదన
- కరీంనగర్ రైల్వేస్టేషన్ ఏర్పడ్డాక తగ్గిన ఆదాయం
- గౌరెడ్డిపేటలో 350 నుంచి 400 వరకు హమాలీలు



గౌరెడ్డిపేట గ్రామం

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి శివారులో ఉన్న గౌరెడ్డిపేట గ్రామం హమాలీల గ్రామంగా గుర్తింపు పొందింది. ఈ ఊళ్లో ఇంటికో హమాలీ ఉండడం గమనార్హం. దాదాపు 350 నుంచి 400మంది దాకా హమాలీలు ఉన్నారు. వీరంతా సరుకులు లోడ్, అన్‌లోడ్ చేసే పనులతో పాటు బస్తాలు, గ్రానైట్‌రాళ్లు, ఎత్తడం, దింపడం లాంటి పనులు చేస్తుంటారు. ఉన్నత విద్య చదివిన యువకులు సైతం తమకున్న వ్యవసాయ పనులు చూసుకోవడంతో పాటు ఖాళీగా ఉండడం ఎందుకని హమాలీ పనులు చేస్తున్నారు.

రైలు వ్యాగన్, గిడ్డంగుల్లో..

పెద్దపల్లిలోని భారత ఆహార సంస్థ గిడ్డంగులకు రైల్వే వ్యాగన్లలో వచ్చే, పంపే సరుకులను దించడానికి, ఎక్కించడానికి హమాలీలు సిద్ధంగా ఉంటారు. రైల్వేవ్యాగన్ వచ్చిదంటే హమాలీలు చేరుకుని లారీల్లోకి నింపుతారు. ఇతర ప్రాంతాలకు ఎగుమతులుంటే వ్యాగన్‌లలోకి లోడ్ చేస్తారు. పెద్దపల్లిలోని ఎఫ్‌సీఐ గిడ్డంగులతో పాటు మండలంలోని రంగాపూర్, రాఘవాపూర్, సుల్తానాబాద్, సుద్దాల, కరీంనగర్, నగునూరు గిడ్డంగులతో పాటు హైదరాబాద్, విజయవాడల్లోని మద్యం డిపోల్లోనూ గౌరెడ్డిపేట వాసులు హమాలీలుగా పనిచేస్తున్నారు.

గతంలో రోజు రూ.వెయ్యి సంపాదన..

గతంలో హమాలీ పనికి వెళ్తే రోజుకు రూ.వెయ్యి అంతకన్నా ఎక్కువే ఆదాయం వచ్చేది. కానీ కరీంనగర్‌లో రైల్వేస్టేషన్ ఏర్పడడంతో పెద్దపల్లి జంక్షన్‌కు రైల్వేవ్యాగన్ల రాక గణనీయంగా తగ్గిపోయింది. దీంతో హమాలీలకు చేతినిండా పనిలేకుండా పోయింది. సరిగ్గా హమాలీ పని ఆశించినంతగా దొరకడం లేదని పలువురు పేర్కొంటున్నారు. రైల్వేవ్యాగన్లు వచ్చినపుడు వెళ్తున్నామని, ఇప్పుడు ధాన్యం కొనుగోళ్ల సీజన్ కావడంతో చేతినిండా పని ఉందన్నారు. గతంలో ఆదాయం బాగా ఉండడంతో హమాలీ పనిని రూ.3నుంచి 8లక్షల దాకా చెల్లించి పొందారు.

బతుకు దెరువుకోసం..



ఊళ్లో అందరూ హమాలీ పనికోసం రైల్వేస్టేషన్ పోయెటోళ్లు. బతుకుదెరువు కోసం నేను కూడా రైల్వేహమాలీగా పనికి వెళ్లా. గతంలో ఉన్న ఆదాయం ఇప్పుడు వస్తలేదు. కరీంనగర్‌లో రైల్వేస్టేషన్ ఏర్పాటు కావడంతో రైల్వే వ్యాగన్లు చాలా తగ్గాయి.

– కొమ్ము సదయ్య

ఊరికి ప్రత్యేక గుర్తింపు



హమాలీ పని అనగానే అందరికీ మా ఊరు గుర్తుకొస్తుంది. తరతరాల నుంచి మా ఊరోళ్లు హమాలీలుగా పనిచేసేవారు. వారి వారసులుగా ఆ కుటుంబాల నుంచి ఇప్పటికీ ఎవరో ఒకరు పనిచేస్తూనే ఉన్నారు. హమాలీ పనితో పాటు వ్యవసాయం కూడా చేస్తాం.

– కొలగాని సాంబయ్య

పని దొరకడంలేదు



రైల్వే హమాలీలుగా గుర్తింపు పొందిన మాకు అవసరమున్నంత పని దొరకడంలేదు. హమాలీ పనితో పాటు వ్యవసాయమో, దినసరి కూలీ పనికో వెళుతున్నాం. ఇప్పుడైతే ధాన్యం కొనుగోళ్ల పని చేతినిండా ఉంది.

– బూరం కొమురయ్య

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



జూలపల్లి: 1992-93 బ్యాచ్ విద్యార్థులు



జ్యోతినగర్: ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

జూలపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 1992–93లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు పెద్దాపూర్ శ్రీమల్లికార్జున స్వామి ఆలయం వద్ద అపూర్వ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు.

1995–96 బ్యాచ్..

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం టెంపరరీ టౌన్‌షిప్‌లోని జెడ్పీహెచ్‌ఎస్ హైస్కూల్‌లో 1995–96లో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు.

1998–99 బ్యాచ్..

కమాన్‌పూర్: రామగిరి మండలం కల్వచర్ల విద్యాభారతి ఉన్నత పాఠశాలలో 1998–99లో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కల్వచర్ల సర్పంచ్ గంట పద్మ, కరస్పాండెంట్ శ్రీనివాస్‌ను విద్యార్థులు సన్మానించారు.



కమాన్‌పూర్: సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు



గోదావరిఖనిటౌన్: 1982-83 బ్యాచ్ విద్యార్థులు

1982–83 బ్యాచ్..

గోదావరిఖనిటౌన్: స్థానిక సెక్రెడ్ హార్ట్ హైస్కూల్‌లో 40ఏళ్ల క్రితం 7వ తరగతి వరకు చదువుకున్న 1982–83 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలోనే పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గురువులు శాంతాకుమారి, ఆండాల్, కృపావరంను సన్మానించారు. రేగటి రాజేశం, ఎస్.నీతుదత్తా, స్వరూప, గుండబోయిన అజయ్‌యాదవ్, శ్రీనివాస్, చల్లా ప్రవీణ్‌కుమార్, దస్తగిరి పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు



గోదావరిఖని: నివాళి అర్పిస్తున్న నాయకులు



కేక్ కట్ చేస్తున్న కన్నూరి సతీశ్‌కుమార్

గోదావరిఖని: టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు, దివంగత సీఎం ఎన్టీఆర్ శత జయంతి ఆదివారం స్థానిక గాంధీనగర్‌లోని పార్టీ కార్యాలయంలో టీడీపీ నాయకుడు సంగెపు రాజు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. పాపయ్య, రాజయ్యగౌడ్ పాల్గొన్నారు.

✦మంథనిలో..

మంథని: మంథని విద్యార్థి యువత నూతన కార్యాలయంలో ఆదివారం నందమూరి తారక రామారావు శత జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. చలన చిత్ర, రాజకీయ రంగాల్లో ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఎన్టీఆర్‌కు భారత రత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంథని విద్యార్థి యువత వ్యవస్థాపకుడు కొండేల మారుతి, ప్రముఖ న్యాయవాది రఘోత్తంరెడ్డి, డిగంబర్, సత్యప్రకాష్, మారుతి, బుచ్చన్న, ప్రసాద్, రవితేజ, జమీల్, రాజమౌళి తదితరులు ఉన్నారు.

✦తబితా ఆశ్రమంలో..

రామగుండం: స్వర్గీయ నందమూరి తారకరామారావు శత జయంతి ఆదివారం తబితా ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ కన్నూరి సతీశ్‌కుమార్ పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆశ్రమంలోని చిన్నారులకు అన్నదానం చేశారు. ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ శతజయంతి వేడుకలను పురస్కరించుకొని ఆదివారం స్థానిక రైల్వేస్టేషన్ ఎదుట ఎన్టీఆర్ వీరాభిమాని, ప్రస్తుత కార్పొరేటర్ కన్నూరి సతీశ్‌కుమార్ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు.

ల్యాబ్ ఉద్యోగి కుటుంబానికి చేయూత



నగదు అందజేస్తున్న ఉద్యోగులు

గోదావరిఖనిటౌన్: స్థానిక మహర్షి కలర్ ల్యాబ్‌లో పనిచేసిన విఠల్‌నగర్ నివాసి వైద్య సురేశ్ ఇటీవల గుండెపోటుతో మరణించాడు. సురేశ్‌కు భార్య, రెండేళ్ల కూతురు ఉన్నారు. తోటి ల్యాబ్ ఉద్యోగులు రూ.50వేలు జమచేసి ఆ మొత్తాన్ని పాప పేరు మీద ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు.

పోలీసులకు ఫిర్యాదు

ధర్మారం: బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య వ్యక్తిత్వాన్ని కించపరిచేలా వ్యవహరించిన ఆదినారాయణరెడ్డిపై కేసు నమోదు చేయాలని కోరుతూ ధర్మారం పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం నేతకాని మహర్ సంక్షేమ సంఘం మండల ప్రధాన కార్యదర్శి గోగు దేవేందర్ ఫిర్యాదు చేశారు. చిన్నయ్యను అవమానపర్చిన ఆదినారాయణరెడ్డి, షేజాల్ శైలజపై అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. దేవేందర్‌తో పాటు సంఘం కోశాధికారి బండారి శ్రీధర్, చేరుక కేశవ్, తాళ్లపెల్లి సత్యనారాయణ ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

✦భవన నిర్మాణానికి నిధులు

జూలపల్లి: మండలంలోని తేలుకుంటకు చెందిన గీత కార్మికులకు కమ్యూనిటీ భవన నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ తెలిపారు. గ్రామంలోని గీత కార్మిక సంఘ భవనం అసంపూర్తిగా పూర్తవడంతో మిగతా భవన నిర్మాణానికి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సహకారంతో రూ.3లక్షలు మంజూరైనట్లు త్వరలోనే పనులకు భూమిపూజ చేయనున్నట్లు తెలిపారు. సతీశ్, శ్రీనివాస్, సురేశ్ ఉన్నారు.

✦జర్నలిస్ట్ కుటుంబానికి ఆర్థికసాయం

గోదావరిఖనిటౌన్: గోదావరిఖని విఠల్‌నగర్‌కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ స్వర్గీయ ఎలిగేటి శంకర్ కుటుంబానికి అభయ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు వెల్ది కవిత, అనంత రాములు ఆదివారం ఆర్థిక సాయం అందించారు. సీనియర్ జర్నలిస్ట్ మాటేటి శ్రీనివాస్, స్వర్గీయ ఎలిగేటి శంకర్ కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

✦ఎస్సీ ఉపకులాలకు న్యాయం చేయండి

పెద్దపల్లిరూరల్: ఎస్సీ రిజర్వేషన్లతో 57 ఉపకులాలకు తీరని అన్యాయం జరుగుతోందని ఉపకులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు రాజారాం అన్నారు. కులం సర్టిఫికెట్ పొందేందుకు కూడా ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వర్తింపులోనూ 57 ఉపకులాలకు చెందిన వారికి అన్యాయమే జరుగుతోందన్నారు. ఎస్సీ ఉపకులాలకు మేలు జరిగేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరారు. నాయకుడు శ్రీనివాస్ ఉన్నారు.

✦పరామర్శ

ధర్మారం: మండలంలోని బొమ్మారెడ్డిపల్లికి చెందిన చిలువేరి లచ్చవ్వ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబసభ్యులను ఆదివారం సహకార సంఘాల ఫోరం జిల్లా చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి పరామర్శించారు. రూ.5వేల నగదు అందజేశారు.

ఘనంగా ఎల్లమ్మ బోనాలు



బోనాలతో మహిళలు

కమాన్‌పూర్: రామగిరి మండలం రామయ్యపల్లిలో ఆదివారం ఎల్లమ్మ దేవి బోనాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు నెత్తిన బోనాలు పెట్టుకొని ఊరేగింపుగా వెళ్లి ఎల్లమ్మ ఆలయం వద్ద ప్రదక్షిణలు చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆరెల్లి దేవక్క, సర్పంచ్ దేవునూరి రజిత, గౌడ సంఘం అధ్యక్షుడు ఆరెల్లి శ్రీనివాస్‌గౌడ్, నాయకులు ఆరెల్లి కొమురయ్యగౌడ్, సిరిశెట్టి అశోక్, కొయ్యడ కిషోర్, పూదరి శ్రీనివాస్, వడ్లకొండ రాజయ్య, జనగామ శ్రీనివాస్ పాల్గొన్నారు.

గ్రామాల్లో వసతుల కల్పనే ధ్యేయం



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

సుల్తానాబాద్‌రూరల్: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. సుల్తానాబాద్ మండలం గొల్లపల్లిలో ఎస్‌డీఎఫ్ నిధులు రూ.10లక్షలు, ఉపాధిహామీ పథకం రూ.12లక్షలు, సాంబయ్యపల్లిలో ఎస్‌డీఎఫ్ నిధులు రూ.10లక్షలు, ఉపాధిహామీ పథకం కింద రూ.10లక్షలతో చేపట్టిన సీసీరోడ్ల నిర్మాణం కోసం ఆదివారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి గ్రామాల్లో మౌలిక వసతులను కల్పించేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రతి గ్రామంలో సీసీరోడ్లు, బీటీ రోడ్లు, డ్రైనేజీల ఏర్పాటుకు ప్రభుత్వం నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తోందన్నారు. సర్పంచ్‌లు బండారి రమేశ్, బాపురెడ్డి, రైతుబంధు జిల్లా కోఆర్డినేటర్ కాసర్ల అనంతరెడ్డి, ఎంపీపీ బాలాజీరావు, సింగిల్ విండోచైర్మన్ సందీప్‌రావు, ఎంపీటీసీ గట్టు శ్రీనివాస్, ఆర్‌ఎస్‌ఎస్ మండల కన్వీనర్ రాజమల్లయ్య పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులను నియంత్రించాలి



మాట్లాడుతున్న రజనీకాంత్

పెద్దపల్లిరూరల్: ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రజనీకాంత్ డిమాండ్ చేశారు. పెద్దపల్లిలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేట్ విద్యాసంస్థలు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తూ దోపిడీ చేస్తున్నాయని ఆరోపించారు. చదువు కొనలేని విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం నెలకొందన్నారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు ప్రశాంత్, సీపెల్లి రవీందర్, సందీప్, సురేశ్, సాగర్ ఉన్నారు.

పరిశుభ్రతపై మహిళలకు అవగాహన



కమాన్‌పూర్: అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

కమాన్‌పూర్: రామగిరి మండలంలోని రత్నాపూర్ ఆరోగ్య ఉప కేంద్రంలో ఆదివారం మహిళలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. బాలికల ఆరోగ్యంపై జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. సర్పంచ్ పల్లె ప్రతిమ, ఎంఎల్‌హెచ్‌పీ నవ్య, కార్యదర్శి రమ్య, ఏఎన్‌ఎం రాణి పాల్గొన్నారు.

రామగుండంలో..

రామగుండం: అంతర్గాం మండల పరిషత్ సమావేశ మందిరంలో అంతర్జాతీయ రుతుస్రావ పరిశుభ్రత అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సమావేశంలో ఐకేపీ ఏపీఎం సంధి నర్సమ్మ మాట్లాడారు. ఎంపీపీ దుర్గం విజయ, జెడ్పీటీసీ ఆముల నారాయణ, ఎంపీడీవో యాదగిరి, మండల వైద్యాధికారి డాక్టర్ ఉదయ్‌కిరణ్, హెల్త్ అసిస్టెంట్ సురేశ్ పాల్గొన్నారు.

ఎలిగేడులో..

ఎలిగేడు: అంతర్జాతీయ రుతుస్రావ పరిశుభ్రత అవగాహన దినోత్సవంపై ఆదివారం ఎలిగేడు పీహెచ్‌సీ పరిధిలోని అన్ని జీపీ కార్యాలయాల్లో మహిళలకు అవగాహన కల్పించారు. రుతుస్రావం జరిగే మహిళలు, బాలికలకు ఐఎఫ్‌ఏ ట్యాబ్లెట్లు పంపిణీ చేశారు. మెడికల్ ఆఫీసర్ నిస్సీ క్రిస్టీనా, పంచాయతీ కార్యదర్శులు, హెల్త్ ఎడ్యుకేటర్ రాజేశ్వరిదేవి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సూర్యకళ పాల్గొన్నారు.

అవగాహన సదస్సు

పాలకుర్తి: పాలకుర్తి మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా రుతుక్రమం పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా గ్రామీణాభివృద్ధ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో వ్యక్తిగత పరిశుభ్రత అవగాహన కల్పించారు. ఎంపీపీ అనసూర్య, ఎంపీడీవో లలిత, ఎంపీవో షబ్బీర్ పాషా పాల్గొన్నారు.

బీరన్న ఆలయంలో ప్రత్యేక పూజలు



బీరన్న ఆలయంలో నాయకులు



మాట్లాడుతున్న రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలో ఆదివారం బీరన్న ఆలయంలో రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సంస్థ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, ఓదెల ఆలయ కమిటీ చైర్మన్ మేకల మల్లేశం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ఆవరణలో బీరన్న పట్నాలు వేశారు. నాయకులు శ్రీనివాస్, మర్కు లక్ష్మణ్, చిలారపు పర్వతాలు, సంపత్, ఓదెలు, రాజేందర్, చీకటి స్వరూప, పోచాలు, శ్రీనివాస్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీపురంలో..

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ లక్ష్మీపురం గ్రామంలో యాదవ, కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీరప్ప, కామారాతి, మహంకాళి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. కాంగ్రెస్ నాయకుడు రాజ్‌ఠాకూర్ మక్కాన్ సింగ్ పూజల్లో పాల్గొన్నారు. పార్టీ 14వ డివిజన్ ఇన్‌చార్జి బూర్ల శ్రీనివాస్ ఉన్నారు.

తరుగు లేకుండా ధాన్యం కొనాలి



తేమశాతం పరిశీలిస్తున్న విజయరమణారావు

పెద్దపల్లిరూరల్: ధాన్యం దిగుబడులను మద్దతు ధరకు అమ్ముకుందామని కొనుగోలు కేంద్రాలకు వచ్చిన అన్నదాతలను గోస పెడుతున్నారని, తరుగు లేకుండా ధాన్యం కొనాలని మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు ఆరోపించారు. పెద్దపల్లి మండలం రాఘవాపూర్‌లోని కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఆయన సందర్శించి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రోజుల తరబడి కేంద్రంలో నిరీక్షిస్తున్నా తూకం వేయడంలేదని ఆరోపించారు. తూకంలో క్వింటాల్‌కు 8 నుంచి 10 కిలోల దాకా కోత విధిస్తూ రైతులను నిండా ముంచుతున్నారన్నారు. పౌరసరఫరాల చైర్మన్, మంత్రి చెప్పే మాటలకు అనుసరించే తీరుకు పొంతనే లేదని ఎద్దేవా చేశారు. రైతులను ఇబ్బంది పెడితే వారికి మద్దతుగా ఆందోళనకు దిగుతామని తెలిపారు. నాయకులు సంతోష్, కుమారస్వామి, ప్రభాకర్‌రెడ్డి, సునీల్ గౌడ్, కందుల అశోక్, సదయ్య, దామోదర్, అంజయ్య, కొమురయ్య, జావీద్ పాల్గొన్నారు.

కేంద్ర పథకాలపై ఇంటింటా ప్రచారం చేయాలి



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

కమాన్‌పూర్: కేంద్రంలో బీజేపీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఇంటింటా ప్రచారం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు జంగపెల్లి అజయ్ సూచించారు. నరేంద్ర మోదీ తొమ్మిదేళ్ల పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో మండల కేంద్రంలో కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి కార్యకర్త ఇంటింటికీ వెళ్లి కేంద్ర ప్రభుత్వం చేసిన పనులు, పథకాలను ప్రజలకు వివరించి ఇంటింటికీ స్టిక్కర్ అంటించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షుడు గుండబోయిన లక్ష్మణ్, మట్ట శంకర్, మచ్చగిరి రాము, ఇరుగురాల పోశం, మల్లారపు అరుణ్, బర్ల సదానందం, సతీశ్ పాల్గొన్నారు.